www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
సోమవారం 21 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 320 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## త్వరలో ఆర్టీసీలో 3,038 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

- మంత్రి పొన్నం

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** టీజీఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అతి త్వరలోనే 3,038 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వీటిలో డ్రైవర్–2,000, శ్రామిక్స్–743, డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్)–114, డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్)–84, డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్–25, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్)–23, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్–15, సెక్షన్ ఆఫీసర్ (సివిల్)–11, మెడికల్ ఆఫీసర్ (జనరల్)–07, మెడికల్ ఆఫీసర్ (స్పెషలిస్ట్)–07, అకౌంట్స్ ఆఫీసర్–06 పోస్టులు ఉన్నాయని మంత్రి తెలిపారు.

## అకాల వర్షాలతో రైతులు అల్లాడుతుంటే.... ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలా..?

- వక్ఫ్ బిల్లు వ్యతిరేక పేరుతో బహిరంగ సభలతో రాజకీయాలా?
- వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి పెట్టిన మీటింగ్
- మందిరాలు, గురుద్వారా, వ్యవసాయ భూములను ఆక్రమించుకున్న దోపిడీదార్లు
- విష సర్పాల కంటే డేంజర్ మజ్లిస్ పార్టీ
- ముస్లిం ఓట్లు దండుకుని ఆ ముస్లింలకు ద్రోహం చేస్తున్న పార్టీ ఎంఐఎం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్..




*అకాల వర్షాలు, వడగండ్ల వానతో వేలాది ఎకరాల్లో పంట దెబ్బతిని రైతులంతా అల్లాడుతుంటే వాళ్లను ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడమేంటని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. రైతులను ఆదుకోవాలని కనీసం మంత్రులకైనా ఆదేశాలివ్వాలని కోరారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిన్న దారుస్సలాంలో జరిగిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ స్పాన్సర్డ్ కార్యక్రమమేనని పునరుద్ఘాటించారు. వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి నిన్నటి మీటింగ్ లో పాల్గొని బీజేపీపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. మజ్లిస్ నేతలు విష సర్పాల కంటే డేంజర్ అని వ్యాఖ్యానించారు. ముస్లిం ఓట్లను దండుకుని ముస్లింలను ఆదుకోకుండా వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటున్నారని అన్నారు.*

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** ఆదివారం రోజున మధ్యాహ్నం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్దపల్లికి విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, స్థానిక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏమన్నారంటే....

దారుస్సలాంలో నిన్న మజ్లిస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ స్పాన్సర్డ్ ప్రోగ్రాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కర్త, కర్మ, క్రియగా మారి ఆర్థిక సాయం చేసి నిర్వహించిన సభ. వక్ఫ్ ఆస్తులను కాజేసి ముస్లింల పొట్టకొట్టిన బడా చోర్లంతా కలిసి మీటింగ్ కు హాజరై ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. విష సర్పాలు ఎంతటి ప్రమాదకరమో ముస్లింలపట్ల ప్రేమ నటిస్తూ వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటూ ముస్లింలను మురికి కూపాల్లోకి నెట్టేసిన మజ్లిస్ నేతలు అంతకంటే డేంజర్. అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే ప్రధాని కాగలిగానని నిండు పార్లమెంట్ లో ప్రకటించిన మహానేత నరేంద్రమోదీగారు. అంబేద్కర్ ఆలోచనలను, ఆశయాలను సాధించేందుకు నిరంతరం క్రుషి చేస్తున్న నాయకుడు. అణగారిన వర్గాల జీవితాల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నడు. ఆయన గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసేందుకు పంచ్ తీర్థలను ఏర్పాటు చేసిన మహానీయుడు. అంబేద్కర్ కు అసలు సిసలైన వారసుడు మోదీగారే. ఏటా లక్షా 25 వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్న మహానేత. అంబేద్కర్ స్పూర్తితో దళిత, బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్ప పార్టీ బీజేపీ. అంబేద్కర్ పేరును

2 లో..



## కిటక్యూషు నగరంలో సీఎం బృదంకు ఘన స్వాగతం

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 20:**



జపాన్ దేశ ప్రఖ్యాత కిటాక్యూషు నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ బృందానికి స్థానిక జపనీస్ సాంప్రదాయ రీతిలో సాదర స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రాష్ట్ర అధికారులకు కిటాక్యూషు నగర మేయర్ కజుహిసా టకేచీ

2 లో..

## శ్రీ మహాశక్తి మైసమ్మ తల్లి ఆలయం ప్రవేశ మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్





2 లో..

## నేడు భారత పర్యటనకు వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

- భారత్ లో నాలుగు రోజుల పాటు పర్యటన
- కుటుంబ సమేతంగా భారత్ కు వస్తున్న జేడీ వాన్స్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ (ఏప్రిల్ 21) భారత పర్యటనకు వస్తున్నారు. జేడీ వాన్స్ ఈ పర్యటనకు కుటుంబ సమేతంగా వస్తుండడం

2 లో..



## కేసీఆర్ మరోసారి సీఎం కావడం చారిత్రక అవసరం

- కేటీఆర్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:**



రాబోయే ఎన్నికల్లో మనం గెలవడం మన కోసం కాదు.. తెలంగాణ సమాజానికి మళ్లీ తిరిగి కేసీఆర్‌ను సీఎం చేసుకోవడం చారిత్రక అవసరం అని

2 లో..

## జపాన్ లో మరో రెండు కంపెనీలతో రేవంత్ రెడ్డి బృందం ఎంవోయూ

- జపాన్ లో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బృందం
- రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా పర్యటన
- టెర్న్, రాజ్ గ్రూప్ అనే రెండు ప్రముఖ సంస్థలతో వేర్వేరుగా అవగాహన ఒప్పందాలు



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** తెలంగాణకు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం జపాన్‌లో పర్యటిస్తోంది. రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా సాగుతున్న ఈ పర్యటనలో భాగంగా బృందం ఇప్పటికే పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది, ప్రముఖ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది.

తెలంగాణ యువతకు విదేశాల్లో, ముఖ్యంగా జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. జపాన్‌కు చెందిన టెర్న్, రాజ్ గ్రూప్ అనే రెండు ప్రముఖ సంస్థలతో వేర్వేరుగా అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ద్వారా ఆరోగ్య సంరక్షణ రంగంలో 200, ఇంజినీరింగ్ రంగంలో 100, పర్యాటక రంగంలో 100, నిర్మాణ రంగంలో 100 చొప్పున మొత్తం 500 ఉద్యోగావకాశాలు లభించనున్నాయని అధికారులు తెలిపారు. తెలంగాణ బృందం తమ పర్యటనలో భాగంగా కితాక్యూషూ నగరాన్ని సందర్శించింది. అక్కడ నగర మేయర్ కజుహిసా టకేచీతో

2 లో..

## సింగరేణి విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యల పరిష్కారం చేయండి

- సీపీఐ పార్టీ రాష్ట్రకార్యదర్శి, ఎమ్మెల్యే సాంబశివరావు



2 లో..

## మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది

- సీఎం చంద్రబాబు



- చంద్రబాబు 75వ జన్మదినం వేళ శుభాకాంక్షల వెల్లువ
- ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు
- తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని ప్రకటన
- ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలని పునరుద్ఘాటన

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు పార్టీలకు అతీతంగా జాతీయ స్థాయిలో నేతలు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నేతలు, టీడీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు సైతం చంద్రబాబుకు బర్త్ డే విషెస్ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగిందని పేర్కొన్నారు. తెలుగుజాతి

2 లో..


## మహిళ అభిరుద్దే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి సీతక్క

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 20:**



మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాలు మరింతగా అందేలా చేసి వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పరచడం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సీతక్క తెలిపారు, ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఇంద్రవెల్లి మహిళా సంఘాలకు చెకులు పంపిణీ చేసి, అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అమరవీరుల కుటుంబాలకు ట్రైకార్ యూనిట్లను అందించామని మంత్రి వివరించారు, అయితే మహిళలు విజ్ఞానంతో, ఆర్థిక సబలీకరణతో గిరిజన కుటుంబాల అభివృద్ధికి చెంది ఓ కొత్త శకం మొదలు పెట్టాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలు, గిరిజన శాఖ అధికారులు పాల్గొన్నారు,



(మొదటి పేజీ తరువాయి..)

## కిటక్యూషు నగరంలో సీఎం బృదంకు ఘన స్వాగతం

ఆత్మీయ స్వాగతం పలికారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యపూరిత నగరంగా పేరుగాంచిన కిటాక్యుషులో గాలి, నీరు, నేల అన్నీ తీవ్ర కాలుష్యంతో కూరుకుపోయిన దుస్థితి ఉండేది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం అమలు చేసిన పరిరక్షణ విధానాలతో కిటాక్యూషు నగరం కోలుకుంది. ఇప్పుడు పర్యావరణ పరిరక్షణ, రీసైక్లింగ్ ఆవిష్కరణలు, సుస్థిరత పరంగా కిటాక్యూషు నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. పర్యావరణ పునరుజ్జీవనానికి, సుస్థిర నగర అభివృద్ధికి ఒక ఆదర్శ నమూనాగా మారింది. కాలుష్యం నుంచి బయటపడేందుకు కిటాక్యూషు నగరంలో అమలు చేసిన విధానాలను, ప్రస్తుతం పాటిస్తున్న జాగ్రత్తలను మేయర్ నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించింది.

## శ్రీ మహాశక్తి మైసమ్మ తల్లి ఆలయం ప్రవేశ మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:**

జైనథ్ మండలం పెండల్ వాడ లో శ్రీ మహాశక్తి మైసమ్మ తల్లి ఆలయం ప్రవేశ మహెూత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు,దఈ సందర్భంగా ఉదయం నుండి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ మైసమ్మ తల్లి ఆలయాన్ని గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవడం హర్షణీయమని అన్నారు. ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఆలయాల నిర్మాణాలకు తమ వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్ రెడ్డి కరుణాకర్ రెడ్డి రాందాస్ ప్రవీణ్ వెంకన్న. ఉల్లాస్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యల పరిష్కారం చేయండి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 20:**

సింగరేణి మారుపేర్ల మరియు విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలను నెల లోపల పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు, సమ్మెలు చేయాల్సివస్తుందని సింగరేణి యాజమాన్యానికి సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు, ఆదివారం నాడు జరిగిన ఏఐటీయూసీ ,యువ కార్మికుల సదస్సు మీటింగ్ లో పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే ,సీపీఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబ శివరావు మాట్లాడుతూ సింగరేణిలో గత అనేక సంవత్సరాల నుండి కార్మికుల పిల్లలు మరియు ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నటువంటి కార్మికులు కూడా మారుపేరుతో ఇబ్బంది పడుతున్న సందర్భంలో అనేకసార్లు సింగరేణి యాజమా న్యానికి కానీ ప్రభుత్వానికి వారి బాధను వినిపించుకున్న ఎవరు కూడా దాని పరిష్కరించలేకపోవడం చాలా బాధాకరమైన విషయ మన్నారు,గత 35 సంవత్సరాలు పనిచేసిన ఉద్యోగమే కదా ఈరోజు ఆ ఒక్క డిపెండెంట్ అడుగుతుంది..? నెల కింద జరిగినటువంటి స్ట్రక్చర్ మీటింగ్ కూడా ప్రధానంగా మారు పేర్ల సమస్య గురించి పెట్టడం జరిగిందన్నారు,దానికి యాజమాన్యం స్పందించి త్వరలో కమిటీ నిర్మించుకొని కార్మికుల పిల్లలకు మారుపేర్ల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పినటువంటి యాజమాన్యం నెలలు గడుస్తున్న పరిష్కారం లేదని సాంబ శివరావు ఆవేదన వ్యక్తం చేశారు . త్వరలో సింగరేణి మారుపేర్ల సమస్య పరిష్కారం కొరకై పెద్ద ఎత్తున సింగరేణి అన్ని కోల్డ్ బెల్ట్ ఏరియాలలో ధర్నాలు, సమ్మెలు మొదలవుతాయని ఆయన యాజమాన్యానికి హెచ్చరిక చేశారు . ఈ కార్యక్రమం ముగియగా కార్మికుల పిల్లలు మారుపేర్ల సమస్య పరిష్కరించాలని మెమొరండం ఇవ్వడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో లక్క శ్రావణ్ గౌడ్, పున్నం వెంకటేష్, తిరుమల శ్రీనివాస్, ఈర్ల రాజయ్య, ఓం ప్రకాష్, హరీష్, శ్రావణ్, సంతోష్, సునీల్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భారత పర్యటనకు వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్



విశేషం. జేడీ వాన్స్ అర్ధాంగి ఉష భారత సంతతి మహిళ అని తెలిసిందే. జేడీ వాన్స్ సోమవారం నాడు ఢిల్లీలోని పాలం ఎయిర్ పోర్టులో దిగనున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడికి ఘన స్వాగతం పలికేందుకు భారత వర్గాలు సిద్ధమవుతున్నాయి. జేడీ వాన్స్ కు కేంద్ర కేబినెట్ సీనియర్ మంత్రి స్వాగతం పలుకుతారని తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన భారత్ లో నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆయన భారత్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. జేడీ వాన్స్ కుటుంబం భారత్ లో పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనుంది. రేపు జేడీ వాన్స్ ఢిల్లీలోని స్వామినారాయణ్ అక్షర్ ధామ్ ఆలయాన్ని సందర్శించనున్నారు. దేశ రాజధానిలోని పలు చేనేత ఉత్పత్తుల దుకాణాలను సందర్శించనున్నారు. సోమవారం సాయంత్రం 6.30 గంటలకు వాన్స్ ప్రధాని మోదీ నివాసానికి చేరుకోనున్నారు. అమెరికా-భారత్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీతో చర్చలు జరపనున్నారు. చర్చలు ముగిసిన అనంతరం జేడీ వాన్స్-ఉష దంపతులకు మోదీ విందు ఇవ్వనున్నారు. వాన్స్ దంపతులు ఎల్లుండి (ఏప్రిల్ 22) జైపూర్ లోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నారు. ఈ నెల 23న ప్రఖ్యాత తాజ్ మహల్ ను సందర్శించనున్నారు.

## కేసీఆర్ మరోసారి సీఎం కావడం చారిత్రక అవసరం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంది. కచ్చితంగా ఏప్రిల్ 27వ తేదీ నాడు.. వరంగల్‌కు తరలిరావాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో రాజేంద్ర నగర్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీలో అత్తాపూర్ డివిజన్ నుండి శ్రీరామ్ రెడ్డి, పలు పార్టీల నేతలు చేరారు. వారందరికి కేటీఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పదేండ్ల పాటు సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల్లాగా కేసీఆర్ పరుగులు పెట్టించారు. మొన్నటి ఎన్నికల్లో మనం ఓడిపోవడంతో మనకు జరిగిన నష్టం తక్కువ.. కానీ మన ఓటమితో తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగింది. ఇది అక్షర సత్యం, వాస్తవం అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆకాశ స్థాయికి తీసుకుపోయి స్వరాష్ట్రాన్ని సాధించిన గులాబీ జెండా.. మన నాయకుడు కేసీఆర్. ఈ రికార్డును ఎవరూ చెరపలేరు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని ఎవరన్న అనుకుంటే అది వారి అజ్ఞానం. రేవంత్ రెడ్డి మీద నోరుపారేసుకుని మన నోరును కరాబ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఎవరికి తెలంగాణ మీద ప్రేమ ఉంటది.. రైతులకు, పేదలకు, విద్యార్థులకు, మహిళలకు లాభమైతది అని చర్చ పెట్టాలి అని కేటీఆర్ సూచించారు. బీజేపీ దేశంలో మతం పిచ్చి లేపడం తప్ప చేసిందేమీ లేదు. ప్రపంచ ర్యాంకుల్లో వివిధ రంగాల్లో వెనక్కి పోతున్నాం. రేవంత్ నాయకత్వంలో తెలంగాణ వెనక్కి పోయినట్టే.. మోదీ నాయకత్వంలో దేశం వెనక్కి పోతుంది. నెగిటివ్ పాలిటిక్స్ తప్ప బీజేపీ చేసిందేమీ లేదు. మనం కేంద్రానికి ఇచ్చేది రూపాయి అయితే వాపస్ 45 పైసలు వస్తుంది. ఈ దేశానికి సాదుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ కూడా ఒకటి. మత పిచ్చి అనేది మంచిది కాదు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయకూడదు. హిందువులు ప్రమాదంలో ఉన్నారట. 2014 వరకు మంచిగా ఉన్న హిందువులు ఇప్పుడు ప్రమాదంలో ఉన్నరాట. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లేని పంచాయితీ ఇప్పుడు ఎందుకు కొత్తగా పెడుతున్నారు. రాజకీయం కోసం దేశాన్ని విడగొడుతున్నారు. మంచి పనులు చేసి ఓట్లు అడగాలి. హిందు, ముస్లిం, పాకిస్తాన్, జై శ్రీరాం, మోదీ.. ఈ ఐదు పదాలు చెప్పకుండా ఓట్లు అడిగేటోళ్లు ఎవరైనా ఉన్నారా..? అని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణకు సంబంధించినంత వరకు అటు కాంగ్రెస్ ఇటు బీజేపీ రెండు శత్రువులే అని కేటీఆర్ పేర్కొన్నారు.

# అకాల వర్షాలతో రైతులు అల్లాడుతుంటే.... ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలా..?

(మొదటి పేజీ తరువాయి..)

ఉచ్చరించే అర్హత కూడా ఒవైసీకి లేదు.
వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్న నాయకులను నేను అడిగేదొక్కటే.. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ (సీడబ్ల్యూసీ) నివేదిక ప్రకారం దేశంలో 8 లక్షల ఎకరాలకుపైగా వక్ఫ్ ఆస్తులున్నాయి. వీటి విలువ 10 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే. వక్ఫ్ ఆస్తుల్లో సగానికిపైగా కొల్లగొట్టింది వక్ఫ్ బోర్డు ముసుగులో పెత్తనం చెలాయిస్తున్న వాళ్లు కాదా? వక్ఫ్ ఆస్తులపై ఏటా 12 వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తుంటే... ఆ సొమ్మునంతా దిగమింగుతోంది మీరు కాదా?
ఒక్క తమిళనాడులోనే 2 వేల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకుంది మీరు కాదా? వక్ఫ్ పేరుతో ఇతర మతస్తుల, ఆలయాల, గురుద్వారాల భూములను కొల్లగొట్టింది ఈ దొంగలే కాదా? స్వాతంత్ర్య సమరయోధుల స్వారక చిహ్నాలను, మందిరాల, గురుద్వారా భూములను కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటూ ఆక్రమించుకున్నది నిజం కాదా?
తమిళనాడులోని 15 వందల ఏళ్ల నాటి పురాతన చంద్రశేఖర ఆలయ భూములను కూడా వక్ఫ్ భూములను పేర్కొంటూ క్లెయిమ్ చేసుకుంది నిజం కాదా? హర్యానాలోని గురుద్వారా భూమిని ఆక్రమించుకుంది వాస్తవం కాదా? కర్నాటక లింగాయత్ ల వ్యవసాయ భూమిని, కేరళలోని క్రైస్తవ మత్స్యకారుల భూములను కూడా వక్ఫ్ భూములని క్లెయిమ్ చేసుకుంది నిజం కాదా?
తెలంగాణలో 77 వేల ఎకరాల వక్ఫ్ లాండ్స్ ఉంటే... అందులో 80 శాతం భూములు ఈ దొంగలే స్వాధీనం చేసుకుంది నిజం కాదా? ఒవైసీ కుటుంబంతోపాటు మజ్లిస్ నాయకులు, సోకాల్డ్ వక్ఫ్ బోర్డు సభ్యులంతా వక్ఫ్ ఆస్తులను దోచుకుని ఆసుపత్రులు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు నిర్మించి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తోంది నిజం కాదా? ఈ 77వేల ఎకరాల్లో ఒక్క గజం అయినా పేద ముస్లీంలకు ఇచ్చారా? వక్ఫ్ ఆస్తులపై వచ్చే ఆదాయంలో ఒక్క రూపాయి అయినా పేద ముస్లింలకు ఖర్చు చేశారా? ఏ ఒక్క పేద ముస్లిం జీవితాన్నైనా బాగు చేశారా? కనీసం పాతబస్తీలో మురికి కూపాల్లో బతుకుతున్న ముస్లింలకు గజం జాగా అయినా ఇచ్చారా?
5లక్షల కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తుల్లో పేద ముస్లింలకు కేటాయించిందెంత? ఆ ఆస్తులపై వచ్చే ఆదాయంలో వాళ్ల కోసం ఖర్చు చేసిందెంత? అసలు ఆ సొమ్మంతా ఎటు పోతోంది? ఎవరి ఆధీనంలో ఎన్ని వక్ఫ్ ఆస్తులున్నాయో బహిరంగ చర్చకు సిద్ధమా?
మేం వాస్తవాలు మాట్లాడుతుంటే వక్ఫ్ ఆస్తుల్లో హిందువుల జోక్యమా? అంటూ అడ్డగోలుగా మాట్లాడతరా? వక్ఫ్ బోర్డు పేరుతో ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా? వక్ఫ్ ఆస్తులను కాజేసినా, వక్ఫ్ పేరుతో హిందువుల, క్రిస్టియన్ల, సిక్కుల భూములను, ప్రార్థనా మందిరాల భూములను ఆక్రమించుకుంటే ఊరుకోవాలా?
హైడ్రాను ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వక్ఫ్ ఆస్తులపై విచారణ జరిపించే దమ్ముందా? ఎన్ని భూములు ఆక్రమణకు గురయ్యాయి? ఎవరు ఆక్రమించారు? అందులో ఒవైసీ కుటుంబం ఎంత దోచుకుంది? వక్ఫ్ ఆస్తులపై ఏటా ఎంత ఆదాయం వస్తోంది? ఆ సొమ్మును వేటి కోసం ఖర్చు చేస్తున్నారు? పేదల సంక్షేమం కోసం ఎంత ఖర్చు చేశారనే వివరాలపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా?
అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంట నష్టపోయి రైతులంతా అల్లాడుతుంటే వారిని ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడం ఎంత వరకు కరెక్ట్? గత ప్రభుత్వ హయాంలో పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం ఇవ్వలే. ఈ ప్రభుత్వం అదే పంథా కొనసాగిస్తోంది. ఇకనైనా వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం మంత్రులకు ఆదేశాలివ్వాలని కోరుతున్నా.

# మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది

(మొదటి పేజీ తరువాయి..)

అభ్యున్నతికి పునరంకితం అవుతానని తన పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబు సంకల్పం ప్రకటించారు. ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలన్నది తన అభిమతమని పునరుద్ఘాటించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎక్స్ లో ఈ మేరకు పోస్టు చేశారు. “నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటివరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు. 75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం.. అపురూప అవకాశం. మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను. స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం. మీ మద్దతుతో, మీ సహకారంతో, సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన. ‘థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ’ విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం . సమాజంలో అసమానతలు పోవాలి. పేద-ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం... మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన ‘జన్మభూమి’ సమాజంలో ఎంతో మార్పుతెచ్చింది. ఈసారి తీసుకువచ్చిన ‘పీ4’తో రాష్ట్రంలో పేద కుటుంబాలను... స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే... సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం... జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణంగా నిలుస్తున్నాయి. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందువరుసన ఉన్నాం. మనం కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నాను. నా పుట్టినరోజు సందర్భంగా మారుమూల పల్లె నుంచి దేశ, విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు....అందరికీ మరోసారి ధన్యవాదాలు” అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు...

- పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి ఏప్రిల్ 20 వెలుతురు:**

రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు స్పీడ్ బ్రేకర్లు ఎంతో కీలకమని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి అన్నారు. వివేక నంద నగర్ మెయిన్ రోడ్, రామకృష్ణ వీధిలో పురేందర్ రెడ్డి, మిత్రమండలి వారి ఆధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రగతి మహిళా కళాశాల నిర్వాహకులు రవీంద్రరావు సహకారంతో, మిత్రులు జి. ప్రసాద్, చంగల్ రెడ్డి, శ్రీనివాసరావు, మహేష్ రెడ్డి, వెంకటేశ్వరరావు సహాయ సహకారాలతో కాలనీలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు అభినందనీయం అన్నారు. త్వరలోనే మిగిలిన పనులు రేడియం పెయింటింగ్, సైన్ బోర్డులు పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యాలకు మంచి పనులకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీ శ్రీ శ్రీ నాగదేవత ఆలయ వార్షికోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యకల్పన గౌడ్



**కూకట్ పల్లి ఏప్రిల్ 20 వెలుతురు:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ చైతన్య నగర్ లో శ్రీ శ్రీ శ్రీ నాగదేవత అమ్మవారి ఆలయ వార్షికోత్సవ0 సందర్భంగా ఆలయాకమిటి ఆహ్వానం మేరకు నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షులు విద్యకల్పన ఏకాంత్ గౌడ్ లు అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో చైతన్య నగర్ కాలనీ పెద్దలు నర్సయ్య, బస్తి వాసులు, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నాగమణి, మహిళా కాంగ్రెస్ సెక్రటరీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ సైనికులారా తరలిరండి... రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం..

● కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..

**కూకట్ పల్లి ఏప్రిల్ 20 వెలుతురు:**

వరంగల్ జిల్లాలో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పిలుపునిచ్చారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ మాధవరం నగర్ కాలనీ పార్టీ కార్యాలయంలో ఆదివారం వారు బిఆర్ఎస్ వాల్ పోస్టర్ నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోజా దేవి మాట్లాడుతూ 25 ఏళ్ల బి.ఆర్.ఎస్ పార్టీ గొప్పతనాన్ని, 10 ఏళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్తూ ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీని అభిమానించే ప్రతి ఒకరు ముందుకు రావాలని , సభకు భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోట్టిముక్కల పెద్ద భాస్కర రావు, మాచర్ల భద్రయ్య, గిరిబాబు, ఆంజనేయులు, బాబు, సతీష్, బొబ్బిలి రమణారెడ్డి, మధు, ప్రవీణ్, రవీందర్, జై, రాజు, యాకూబ్, వెంకన్న, యశ్వంత్, ప్రభాకర్, జగదీష్, అంజి, బాబురావు,సాయి, రవి,రమేష్, నరేష్, వాసు, కృష్ణ, సత్యనారాయణ, కొండల్ రావు, సోమయ్య, బాబు, ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, కుమార్,రామచందర్, రాధిక, రాధా, మాధవి రెడ్డి, అవనీత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి ఏప్రిల్ 20 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెస్ట్ సాయి నగర్ లో విన్ విజన్ కంటి హాస్పిటల్ వారు ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆదివారం సందర్శించి స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిర్లక్ష్యం చేయకుండా ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా తీసుకోవాలని అన్నారు. ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటుచేసిన విన్ విజన్ హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ కంటి పరీక్షలు చేయించుకున్న వారు నెల రోజుల లోపు ఎప్పుడు హాస్పిటల్ కు వెళ్లిన అక్కడ కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని హాస్పిటల్ సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమంలో జి.ప్రభాకర్, శివరాజ్ గౌడ్, రాజేష్ చంద్ర, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, శ్రీధర్, సంతోష్ బిరాదర్, ఉమేష్, హరిప్రసాద్, ప్రవీణ్, భగవాన్, రాము, కృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## శివరాజ్ గౌడ్ అమృత దంపతులను ఆశీర్వదించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి ఏప్రిల్ 20 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెస్ట్ సాయి నగర్ కు చెందిన సీనియర్ నాయకులు శివరాజ్ గౌడ్ అమృత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శివరాజ్ గౌడ్ అమృత దంపతులను శాలువతో సన్మానించి కేక్ తినిపించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జి.ప్రభాకర్, రాజేష్ చంద్ర, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, శ్రీధర్, సంతోష్ బిరాదర్, ఉమేష్, హరిప్రసాద్, ప్రవీణ్, భగవాన్, రాము, కృష్ణ, రమణ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి డైరెక్టర్ కు సన్మానం చేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 20 :**
పట్టణ పరిధిలో ఆదివారం రోజు వ్యవసాయ మార్కెట్ కమిటీ లో నూతనంగా డైరెక్టర్ గా నియమితులైన పబ్బు శ్రీకాంత్ గౌడ్ కి చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ పూలమాల వేసి, శాలువా తో సత్కరించి అభినందించడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ పంతులు ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దండ అరుణ్ కుమార్, అన్నెమోని గోవిందరాజు, మామిడి రాములు, మునుకుంట్ల జంగయ్య, జక్కర్తి శేఖర్, మామిడి శివ కుమార్, మొగుదాల రాకేష్, అన్నెమోని శివాజీ, వర్కాల ప్రసాద్, బత్తుల వికాస్, సారథి తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 20 :**
పట్టణ కేంద్రంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం రోజు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి, తెలుగుదేశం పార్టీ పుట్టిన నాటి నుంచి పనిచేస్తున్న నాయకులను సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో వరగంటి సాయిలు గౌడ్, చౌటుప్పల్ పట్టణ అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు పనిచేసినందుకు వారిని సన్మానించుకోవడం జరిగింది ఇలాంటి కార్యకర్తలు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ బతికే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి వర్కల వెంకటేశం, నాయకులు, చిలివేరు రాజు, తడక కోటేష్, పోలోజు గోవిందా చారి, గోశిక పాండు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## మామిడి పండుపై ఈగ నియంత్రణ కొరకు జాగ్రత్తలు తీసుకోవాలి


- శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు వారి గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా మామిడి పండుపై ఈగ నియంత్రణ కొరకు చేపట్టిన కార్యక్రమంలో మామిడి పండ్లకు పేపర్ బ్యాగ్స్ వెయ్యడం వలన కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ బ్యాగ్స్ వేయడం ద్వారా పండు ఈగ మామిడి పండును డ్యామేజ్ చెయ్యకుండా వుంటుంది. అలాగే పండు రంగు ఆకర్షణీయంగా ఉండడం తో పాటూ మంచి రుచిని కూడా కలిగిఉండడం చేత మార్కెట్లో మంచి ధర కలిగి మంచి ఆదాయం లభించే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు పండు ఈగ ద్వారా కలిగే నష్టాన్ని కూడా తగ్గించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, విద్యార్థులు జ్యోతి, స్వప్న, మేఘన, మహాలక్ష్మి, యశస్వని, శిరీష, ప్రియాంక, రైతులు షంసోద్దిన్ ల్, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో తాగు నీటి బోరు... తీరిన నీటి సమస్య

- బోరు వేయించిన సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి...
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్. సిద్దం.ఉజ్వల్ రెడ్డి...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి పల్లి లో నీటి సమస్యను స్థానిక ప్రజలు సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ఈ రోజు బోర్ డ్రిల్ చేసేందుకు పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి బోర్ తవ్వకాన్ని ప్రారంభించారు. ప్రజలు కష్టాలు పడకుండా ఉండేందుకు బోర్ డ్రిల్ చేయిండం పట్ల స్థానిక ప్రజలు హర్షవ్యక్తం చేస్తూ సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డా??ఉజ్వల్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ళ.శ్రీకాంత్ రెడ్డి, యూత్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగదీశ్వర్ రెడ్డి, జగదీష్ గుప్త, బి.మల్లికార్జున్, నాగేష్, గోపమ్మ, వెంకయ్య బాగారెడ్డి పల్లి ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులు భారీ సకల వర్షాలతో పంట నష్టం

### నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్న రైతులు...

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:**



గత వారం కురిసిన భారీ అకాల వర్షంతో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో చేతికి వచ్చిన పంట ఈదురుగాలులు, వడగండ్లతో నెలకొరిగిందని రైతులు వాపోయారు. ఆరుగాలం కష్టపడి పొలాల్లో పండించి పంట చేతికి వచ్చే సమయానికి బీభత్సమైన వర్షంతో అరటి, బొప్పాయి తోటలు నెలకొరిగిందని, రైతు తమ పొలంలో పండిస్తున్న పంట లక్షల రూపాయలు విలువచేసే పంట భారీ వర్షం వల్ల నెలకొరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం పంట పొలాల్లో నెలకొరిగిన పంటలపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల ద్వారా సమగ్రమైన సర్వే చేసి కష్టపడి పంటలు పండిస్తూ పంట నష్టపోయిన అర్హులైన రైతులను గుర్తించి నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు. మండలంలోని దిగ్వాల్, చింతల్ ఘాట్, కవేలి, కోహిర్ రెవెన్యూ గ్రామం, నాగిరెడ్డి పల్లి, బిలాల్ పూర్, మనియర్ పల్లి, బడం పెట్ తదితర గ్రామాల్లో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన భారీ వర్షం కురియడంతో కొద్దిరోజుల్లో కోతకు వచ్చిన పంట నెలకొరగడంతో రైతులు కన్నీరుమున్నీరవుతు రాష్ట్ర ప్రభుత్వం తమకు జరిగిన నష్టన్ని అంచనా వేసి తమకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వంతో విజ్ఞప్తి చేస్తున్నారు. దిగ్వాల్ గ్రామానికి చెందిన అబ్దుల్ కరిమోద్దీన్ అనే రైతు భారీ వర్షంతో తమ పొలంలోని అరటి తోట 3 నుంచి 5 ఎకరాల్లో నెలకొరిగిందని, తమ పొలాన్ని ప్రభుత్వ అధికారులు పరిశీలించి ఆదుకోవాలని కోరారు.

# చంద్రబాబు పుట్టినరోజును నాయకత్వ స్ఫూర్తి దినోత్సవంగా జరుపుకోవాలి

### తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్





**వెలుతురు, హైదరాబాద్ 20ఏప్రిల్ :**
తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు.. దేశం గర్వించదగ్గ ప్రపంచస్థాయి నాయకుడని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ అన్నారు. అ లాంటి గొప్ప నాయకుడి పుట్టిన రో జును నాయకత్వ స్ఫూర్తి దినోత్స వంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం అంబర్ పేట నియోజకవర్గంలోని నల్లకుంటలో టిడిపి కార్యాలయం లో ఆ పార్టీ సీనియర్ నాయకులు యస్.కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. తె లుగు రాష్ట్రాల్లో నారా చంద్రబాబు నాయుడు చెరగని ముద్ర వేశారని పేర్కొ న్నారు. ముఖ్యంగా దేశంలోనే ఐటీ విప్లవానికి నాంది పలికి, హైదరాబాద్ కి.ఐ.యస్.బి. తీసుకొచ్చి అనేక ఉద్యోగాలు కల్పించారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా హైటెక్ సిటీ నిర్మించి కొన్ని వేల మంది చదువుకొన్న విద్యార్థిని, విద్యార్థులకు సంబంధించిన ఉద్యోగ భద్రత కల్పించారని పేర్కొన్నారు. ముఖ్యంగా నగర శివారులోని శంషాబాద్ ఇంటర్నే షనల్ ఎయిర్ పోర్ట్ ను తీసుకొచ్చి అనేకమంది ప్రజలకు అండగా నిలిచారని వారందరికీ ఉద్యోగ భద్రత, హైదరాబాద్ మెట్రో రైలు ప్రణాళికల ను రూపొందించి వాటిని కేంద్రంలో ని అప్పటి కేంద్ర ప్రభుత్వం నుండి క్లియరెన్స్ తికొచ్చిన విషయాని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశా రు. ఈ సందర్భంగా చిక్కడపల్లి లోని దుర్గ భవాని అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించినట్లు తెలిపారు. నియోజక వర్గం, నగరంలోని వివిధ ప్రాంతాల్లో మహిళలకు చీరల పంపిణీ కార్యక్ర మం,



వివిధ ప్రాంతాలలో కేక్ కటింగ్ కార్యక్రమాలు, వివిధ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు రాజు,ఎస్ కృష్ణ, నాని, రామ కృష్ణ తదితరులు పాల్గొ న్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 20**
మండలంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద బాణా సంచా కాల్చి స్వీట్ల పంపిణీ చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, మాజీ సర్పంచులు రేఖ యాదయ్య, జిల్లా



నాయకులు కన్నెబోయిన బలరాం, బదుల రమేష్, అంతటి రమేష్, ముక్కామల దుర్గయ్య, ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు కూనూరు ముత్తయ్య, జంగిలి నరసింహ, కోళ్ల కిషన్, మిర్యాల మల్లేశం, లవణం రాము, బాలగోని శివ, ఎండి అజాజ్, గోదాస్ ప్రవీణ్, బండ శ్రీనివాస్ రెడ్డి, గంగుల రాఘవరెడ్డి, గుండు రమేష్, ముక్కాబుల నరేందర్, బోయపల్లి నాగరాజు, నకరికంటి కుమార్, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి నీల దామోదర్, బొడ్డుపల్లి రాజు, కన్నెబోయిన వెంకటేష్, నల్ల సైదులు, రేమడాల వెంకటేష్, కదారి శివ,ఎడ్ల సురేష్, ఎండి మోసబ్, బాసాని రాజు, మోటి రవీందర్, నర్రా విజయ, కల్లూరి నరేష్ ,మేడి కృష్ణ, కల్లెం స్వామి, కర్రె శ్రీను, కుక్కసాయి, గట్టు నరేష్, మల్లయ్య, శ్రీను, యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలునరసింహ
- రామన్నపేట మండల అధ్యక్షుడు మీర్జా ఫజల్ బేగ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 20**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటేనే ఒక ముందు చూపని,ఒక విజనరీ లీడర్ అనీ,విజన్ 20-20 తో తెలంగాణలో లక్షల ఉద్యోగాలు సృష్టించి తెలంగాణకు ఆర్థిక పరిపుష్టత కల్పించిన మహానేత అని, ఒక 20 సంవత్సరాల తర్వాత జరగబోయే పరిస్థితులను గమనించి ఇప్పటినుండి ప్రజలను ఆ వైపునకు నడిపించి యువతకు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో నారా



చంద్రబాబు నాయుడు అందెవేసిన చెయ్యి అని అన్నారు. అలాంటి నాయకుని నాయకత్వంలో పనిచేస్తున్నందుకు మేమందరం గర్విస్తున్నామని,ముందు రోజుల్లో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆ దిశగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ గ్రామాన పని చేయాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల శాఖ బాధ్యులు మీర్జా ఫజల్ బేగ్ టిఎన్ఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి నకిరేకల్ గణేష్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దిండుగల రాములు, బత్తుల సత్యం,తెలుగుదేశం పార్టీ నాయకులు రుద్రవరపు యాదగిరి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం చేనేత నాయకులు గోషిక చక్రపాణి చిట్యాల మండల అధ్యక్షులు కొంపల్లి అశోక్, పోచబోయిన మల్లేశం, కురుమ మహేందర్, రాపోలు యాదగిరి, గుండు శ్రీనివాసులు, గాదె జాని, ఉప్పల సత్యనారాయణ , శ్రీశైలం, ఐలయ్య, వొడ్డలకొండ నర్సింహా తదితరు పాల్గొన్నారు.

# తాళ్ల రాంపూర్ గీత కార్మికుల కుటుంబాలపై సాంఘిక బహిష్కరణ చేసిన వి డి సి కమిటీ పై క్రిమినల్ కేసు పెట్టాలి

- గౌడ మహిళలను గుడి నుండి గెంటివేసి, ఈత చెట్లను తగలబెట్టిన వీడీసీ సభ్యులను కఠినంగా శిక్షించాలి
- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు
- బాండ్లపల్లి బాలరాజు మండల అధ్యక్షులుఎర్ర రవీందర్

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 20**
నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గౌడ కుటుంబాలను బహిష్కరించిన సందర్భంగా యాదాద్రి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ విగ్రహం వద్ద విలేజ్ డెవలప్మెంట్ కమిటీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బావడ్లపెల్లి బాలరాజు ఎర్ర రవీందర్లి మాట్లాడుతూ వీడీసీల అరాచకాల పట్ల ఉదాసీనంగా ఉంటున్నారని అన్నారు. కల్లు గీత వృత్తిపై ఆధారపడి



జీవిస్తున్న వారిపై వీడీసీలు తమ ఆధిపత్యాన్ని అంగీకరించి అణిగిమనిగి ఉండాలని హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. తాము చెప్పినట్టు వినని వారిపై సాంఘిక బహిష్కరణకు గురి చేస్తున్నారని అన్నారు. ఆరు నెలల క్రితం ఈ సాంఘిక బహిష్కరణ జరిగి గీత కార్మికులు నానా ఇబ్బందులు పడుతుంటే జిల్లా ఎస్పీ. కలెక్టర్ అధికారులు ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు? ఏప్రిల్ 6 న శ్రీరామనవమి సందర్భంగా పూజ కోసం గౌడ మహిళలు గుడికి వెళితే అవమానించి గుడి నుంచి గెంటి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తమ గోడు వినిపించుకుందామని వారు వెళితే సుమారు 150 ఈత చెట్లను తగలబెట్టారని వాటి ద్వారా ఉపాధి పొందుతున్న వారి పొట్టలు కొట్టారని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీల అరాచకాల్ని ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు చెక్ పెట్టాలని వీడీసీలను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోనూరు మల్లేశం, మండల కోశాధికారి మునుకుంట్ల లెనిన్, బావుండ్లపల్లి సత్యం, మామిడి లింగస్వామి, బాలగోని నరసింహ, గోపగోని మీనయ్య, బాలగోని గణేష,కొండ మల్లయ్య, గుండు లింగయ్య, గోపగోని శంకరయ్య ఆకిటిస్వామి ఎర్ర సత్యం, గోపగోని గోపాల్, బోయపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నేత జాజుల లింగం గౌడ్ జన్మదినం సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేసిన బీసీ సంఘం నాయకులు





**మిర్యాలగూడ వెలుతురు ఏప్రిల్ 20:** గత రెండు దశాబ్దాలుగా బీసీల కోసం పోరాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఏలాంటి స్వార్థం లేకుండా కేవలం బడుగు బలహీన వర్గాల కోసం, నిరుద్యోగ యువత కోసం, విద్యార్థుల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ కోసం లింగంగౌడ్ పోరాడడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధోనీటి శేఖర్ నక్క నాగరాజు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య,నారాయణ విద్యాసంస్థల పైన పిడి యాక్ట్ కేసు నమోదు చేయాలి.

### - జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** శ్రీ చైతన్య,నారాయణ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఆ విద్యాసంస్థల యాజమాన్యాలపై పీడియాక్ట్ కేసులు నమోదు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కాలేజీలో చదివిన వారికి టాప్ టెన్ ర్యాంకులు రాకున్నా మాకు మంచి మంచి ర్యాంకులు వచ్చాయని చెప్పి పేపర్లలో పెద్దపెద్ద అడ్వర్టైజ్మెంట్ ఇచ్చుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మరియు విద్యార్థులను మోసం చేస్తున్నారని అన్నారు. ధనార్జనే ధ్యేయంగా ఈ యొక్క కార్పొరేట్ సంస్థలు పనిచేస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లా పీడిస్తూ వారి యొక్క జీవితాలతో ఆడుకుంటున్నాయని అన్నారు.

## రాష్ట్ర ధార్మిక సలహాదారు ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** రాష్ట్ర ధార్మిక సలహాదారు ని మర్యాదపూర్వకంగా కలిసిన హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్. ఇటీవలే ప్రభుత్వం ద్వారా నియమితులైన ధార్మిక సలహాదారు శ్రీ ఆర్ గోవింద్ హరి గారిని రవి భేసీవా గారి ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, మహేష్ శేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 20** నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన సందర్భంగఈరోజు నకిరేకల్ పట్టణంలో ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో వారిని కలిసి వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి బొకే, ఇచ్చి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయురారోగ్యాలతో ఉండి నకిరేకల్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. వీరి వెంట టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి,పాశం సతీష్ రెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి ఉన్నారు.

## దేశం కోసం ధర్మం కోసం పనిచేయాలి : తపస్



**మెదక్ వెలుతురు ఏప్రిల్ 20:** మెదక్ మండల విద్యాధికారి నీలకంతం గారి పదవి విరమణ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా శాఖ తరపున మండల విద్యాధికారి నీలకంతం గారిని ఘనంగా సన్మానించారు. తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, మండల విద్యాధికారిగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎన్నో సేవలు అందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నార ని, అదేవిధంగా వారు భవిష్యత్తులో దేశం కోసం, ధర్మం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తపస్ మెదక్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేందర్, సత్యనారాయణ, జిల్లా తపస్ నాయకులు స్వరూప రాణి, మాధవ రెడ్డి, తిరునగిరి నరసింహులు, రాజేశ్వర్,మధుమోహన్, సిద్దు, రాజు, శ్రీహరి, రాజశేఖర్, దశరథం, వెంకటరెడ్డి, ప్రవీణ్, కవిత తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# పాత్రికేయుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాలి
- జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలి
- నాగరాజు సంతాపసభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్



**వెలుతురు, హైదరాబాద్, 20 ఏప్రిల్ :** రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు,అనారోగ్య మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఫలితంగా అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరిగిన దివంగత సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాప సభలో ఆయన పాల్గొని నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని ధ్వజమెత్తారు. ఏళ్ళతరబడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం, సరైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించకపోవడం వల్ల ఎంతో మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడం, అనారోగ్యంతో మరణించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన పదేళ్లలో నాగరాజు లాంటి జర్నలిస్టులు వందల సంఖ్యలో చనిపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సంక్షేమానికి నూతన పాలసీ తీసుకువచ్చి సంక్షేమ చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య ఆరోగ్య సదుపాయం కల్పిస్తూ హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. దాదాపు మూడున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుగా వివిధ పత్రికలు, టీవీ చానళ్ళలో పనిచేసిన యడ్లపల్లి నాగరాజు నిబద్ధత కలిగిన నికార్సయిన జర్నలిస్టు అని ఆయన కొనియాడారు. ఒకవైపు జర్నలిజం వృత్తిలో విలువలకు ప్రాధాన్యమిస్తూనే మరోవైపు జర్నలిస్టుల సమస్యలపై పోరాడిన నాగరాజు మరణం జర్నలిజం వృత్తికి, జర్నలిస్టులకు తీరని లోటు అని అన్నారు. ఈ సంతాపసభలో సీనియర్ జర్నలిస్టులు, పూర్వం నాగరాజుతో కలిసి పనిచేసిన సహ పాత్రికేయులు ఉప్పు సత్యనారాయణ, జే.పద్మారావు, మోహన్ రావు, జగన్ రెడ్డి, యుగంధర్, పొగాకుబాలకృష్ణ, రమేష్, జీహెచ్ జె హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.పాండురంగారావు, ఫోటో జర్నలిస్టులు శ్రీధర్,రహీం, పర్వతాలు తదితరులు పాల్గొని దివంగత నాగరాజుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత జర్నలిస్టు నాగరాజు క్రమశిక్షణ,నిబద్ధత కలిగిన జర్నలిస్టు అని, ఎవరికీ తలవంచని నిగర్వి అని అన్నారు. నాగరాజు మరణంతో తాము ఓ మంచి జర్నలిస్టు మిత్రుడిని కోల్పోయామని అన్నారు.

## వస్పరి కాలనీవాసుల సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం

**వెలుతురు, హయత్ నగర్, ఏప్రిల్ 20:** హయత్ నగర్ డివిజన్ లోని వస్పరి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని కాలనీ లోని సమస్యలను తెలుసుకున్నారు, ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల సమస్యను కార్పొరేటర్ కు వివరించడం తో ఆయన స్పందించి వస్పరి కాలనీలో భూగర్భ డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావడం జరిగిందని, అతి త్వరలోనే పనులు కూడా ప్రారంభం కావడం జరుగుతుందని కార్పొరేటర్ జీవన్ రెడ్డి కాలనీవాసులకు తెలియజేశారు ఈ



సమావేశంలో కాలనీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బాల్ రెడ్డి, నర్సింహా రెడ్డి , రామ్ దాస్ , శ్రీనివాస్ , లింగ రెడ్డి , వెంకట్ రెడ్డి , శ్రీనివాస్ ,శ్రవణ్ కుమార్ , గోవర్ధన్ , ప్రభుదాస్ , వెంకన్న , రాజు , నర్సింహా రాజు మరియు కాలనీవాసులు ,తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం లో యశోద కన్వెన్షన్ ను ప్రారంభించిన ఎంపీ చామల



**వెలుతురు,యాదాద్రి భువనగిరి జిల్లా, ఏప్రిల్ 20:** గుండాల మండలం, అనంతారం గ్రామంలో చామల సోమిరెడ్డి యశోద కన్వెన్షన్ ను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లు కలిసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీసీ అధ్యక్షులు సంజీవరెడ్డి , జనగామ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ,

## ఇది మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదు..

### కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ధ్వజం

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ కేసులు నమోదు చేస్తే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు పిలుపునిచ్చిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కనీసం స్పందించలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రితో పాటు ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ కూడా వడగండ్ల వాన వల్ల జరిగిన పంట నష్టంపై సమీక్షించలేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యం తడిసిపోయి, మామిడి పూత రాలిపోయి రైతులు కష్టాల్లో ఉంటే కనీసం సమీక్షించే తీరికలేదని అన్నారు. రైతులు ఇంత కష్టంలో ఉంటే ప్రభుత్వ నాయకులు వారిని పలకరించిన పాపాన పోలేదని అన్నారు. ఇంతటి దౌర్భాగ్యమైన స్థితి ఎప్పుడూ లేదని పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వర్షాలపై కనీసం రెవెన్యూ అధికారులతో కూడా మాట్లాడలేదని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా పడకేసిందని మండిపడ్డారు. వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒకరి మీద ఒకరు ఆధిపత్యం చెలాయించుకునే ప్రయత్నం చేయడం తప్ప ప్రజల సమస్యల గురించి పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. కమ్యూనిస్టు పార్టీలో కూడా ప్రభుత్వాన్ని నిలదీయకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని.. ప్రజలు వెళ్లాలంటేనే భయపడుతున్నారని తెలిపారు. రైతు భరోసా సగం మందికి రానేలేదని గుర్తుచేశారు. రైతు రుణమాఫీ సంపూర్ణంగా చేశామని ప్రభుత్వం అబద్ధాలు చెబుతున్నదని.. 60 శాతం మందికి రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. రైతు కూలీలకు ఇస్తామన్న ఆత్మీయ భరోసా డబ్బులు ఇవ్వనేలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే భక్త రామదాసు ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించి 60 వేల ఎకరాలకు నీళ్లు అందించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా ఒక కొత్త ప్రాజెక్టు చేపట్టలేదని విమర్శించారు. పథకాలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయని మండిపడ్డారు. ఇది మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని తేలిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్ననలను కోల్పోయిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తిరోగమన దిశలో పయనిస్తున్నదని వ్యాఖ్యానించారు. ఎక్కడికక్కడ ప్రభుత్వ పెద్దలను, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని సూచించారు.

## ఓయూలో ఘనంగా బీసీ ఉద్యమ నేత జాజుల లింగంగౌడ్ జన్మదిన వేడుకలు




**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:** గత రెండు దశాబ్దాలుగా బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ జన్మదిన వేడుకలను ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద వివిధ విద్యార్థి సంఘాలు మరియు ప్రజా సంఘాలు బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ ఏఐఎస్ఎఫ్ నాయకులు గ్యార నరేష్ ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్ ఆల్ మాల విద్యార్థి సంఘం ఓయూ అధ్యక్షులు నామ సైదులు విజయనాయక్ ఓయు జెఏసి చైర్మన్ బండి నరేష్ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు రవికిరణ్, బిఎస్ఎఫ్ అధ్యక్షులు బోరెల్లి సురేష్ డా. కొమ్ము కిరణ్ ఎన్ఎస్ యుఐ నాయకులు శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## హాజీపూర్ లో మొక్కజొన్న కొనుగోళ్ళు కేంద్రం ప్రారంభం

### - ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**వెలుతురు, మంచిర్యాల, ఏప్రిల్ 20:**



జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గం. హాజీపూర్ మండలంలోని హాజీపూర్ గ్రామంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళాలను రాష్ట్రంలో కోటీశ్వరులు గా చేయడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు, అనంతరం ఎమ్మెల్యే ని ఈ సందర్భంగా మహిళలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.